# షీటీమ్స్‌తో మహిళలకు భద్రత

- ఆడిషనల్ ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 1: నాగర్‌కర్నూల్ జిల్లా లో మహిళలు, బాలికలు, విద్యార్థినులు ఎవరి నుంచైనా వేధింపులకు గురైతే వెంటనే జిల్లా షీటీం వారి ఫోన్ నంబర్ 8712657676 లేదా డయల్ 100కు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ హెచ్చరించారు. సమాచార మిచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఫిబ్రవరి నెలలో షీటీం సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఆ నెలల్లో వచ్చినా ఫిర్యాదులు 16వాటిలో కౌన్సిలింగ్ 10, ఎఫ్ఐఆర్ ఆరు అవగాహన కార్యక్రమాలు 20 మొత్తం హాట్‌స్పాట్ 70 విజిట్ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో షీటీమ్స్ బృందాలు అన్ని ప్రభుత్వ కళాశాల, స్కూళ్లల్లో విద్యార్థినీ, విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్‌లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా మహిళలు, బాలికల రక్షణ కోసం షీటీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 1: ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ప్రభుత్వం వెంటనే జ్యూడిషియల్ విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బీసీ సొరంగం వద్ద కనీస ప్రమాణాలు తీసుకోకుండా ఎనిమిది మంది కార్మికులు ప్రమాదంలో గల్లంతై ఇప్పటికీ జాడ తెలియకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అవసరమైన సాంకేతిక సహాయం పూర్తిస్థాయిలో అందజేయడంలో విఫలమైందన్నారు. కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారంగా ఒక్కొక్కరికీ రెండు కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు పనులు చేపడుతున్న జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు పొదిలి రామయ్య, కొంపల్లి అశోక్, నాగపూర్ మధు, మల్లికార్జున్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



సభ్యత్వాలను అందిస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు దేశ్యానాయక్

అచ్చంపేటరూరల్, మార్చి1: దేశంలో రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్న వాటిని పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని సింగారంలో రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ క్యాంపెయన్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో శ్రద్ధ వహించరని, వ్యవసాయ మార్కెట్‌లో నామమాత్రంగా ఇ–నామ్ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. స్వేచ్ఛగా రైతు తన పంటకు రేటు ప్రకటించుకుని అమ్ముకునే విధానాన్ని తీసుకురావాలన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు చేపట్టారు. సీపీఎం మాజీ సర్పంచ్‌లు కొండెమోని బాలింగయ్య, జర్పుల చంద్రునాయక్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొండెమోని చిన్న ఆంజనయ్య, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి కొండెమోని బక్కయ్య, అంజనయ్య, జెల్లయ్య, చంద్ర య్య, లక్ష్మయ్య, శ్రీను పాల్గొన్నారు.

## రైతు సంఘం సభ్యత్వ నమోదు

కొల్లాపూర్ రూరల్, మార్చి 1: మండలంలోని ముక్కిడిగుండంలో రైతు సంఘం సభ్యత్వం జిల్లా ఉపాధ్యక్షుడు బి.బాలపీర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు కొనే ఎరువులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారం మోపుతున్నారన్నారు. రైతులు పండించే ప్రతి పంట కు గిట్టుబాటు ధరను కల్పించి మార్కెట్‌లో స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించాల ని కోరారు. వెంకటరాములు, ముంతయ్య, బలరాం, ఆదేలక్ష్మి, సూర్యనాయక్, దేవ మ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, మార్చి 1: కల్వకుర్తి పట్టణానికి చెందిన మహమూద్‌కు శనివారం ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎలక్ట్రిక్ పనులు చేస్తుండగా మహమూద్ గాయపడ్డాడు. గాయపడిన మహమూద్‌కు ఆర్థిక సహాయం అందించినట్లు యూనియన్ నాయకులు చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఉస్మాన్, ఉపాధ్యక్షుడు మరదక్, సైదులుయాదవ్, జాకీర్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్నయూనియన్ నాయకులు

# కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి సహకరించాలి



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

అచ్చంపేట, మార్చి 1: నల్లమలలోని మద్దిమడుగు వద్ద కృష్ణానదిపై వంతెన నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సహకరించాలని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం అందజేసినట్లు మాజీ జెడ్పీటీసీ రాంబాబు తెలిపారు. శనివారం హైదరా బాద్‌లో కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కృష్ణానదిపై వం తెన నిర్మాణం పూర్త యితే రెండు రాష్ట్రాల ప్రజలకు రాకపోకలు సులభం కావడంతో పాటు వ్యాపారపరంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కలిసిన వారిలో స్థానిక యువకులు బొమ్మ రమేశ్ యాదవ్, రాజేశ్‌యాదవ్ ఉన్నారు.

## శ్రీశైలంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం, మార్చి 1: శ్రీశైలంలో మహాశివరాత్రి బ్ర హ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేదమంత్రాలతో అక్కమహాదేవి మండపంలో శాస్త్రోక్త పూజలు నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. దివ్యకాంతులను ప్రసరింపజేస్తు భక్తులకు వరాలిచ్చే స్వామిఅమ్మవార్ల అశ్వ వాహనసేవను వీక్షించేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. స్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవగా శయనోత్సవాన్ని నిర్వహించినట్లు ఈవో తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు ప్రత్యేక సాంస్కృతిక నిర్వహించిన కళాకారులతోపాటు ఆలయ అధికారులను సిబ్బందిని అభినందించారు.



పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

# వృథాగా తాగునీరు

- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు



వంగూరు, ఫిబ్రవరి 28: మండలంలోని పోతారెడ్డిపల్లి లో తాగు, ఇతర అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోరు బావి నుంచి నీటిని తరలించే పైప్‌లైన్ లీకేజీ ఏర్పడి నీరు రోడ్డుపై వృథాగా పారుతుంది. దీంతో గ్రామస్తులు రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడటంతోపాటు పారిశుద్ధ్యం లోపించి వ్యాధుల భారీన పడే అవకాశం ఉంది. గతకొన్ని రోజులుగా పంచాయతీ అధికారులు చోద్యం చూస్తుకాలం గడుపుతున్నారే తప్ప పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పోతారెడ్డిపల్లిలో పైప్ లీకేజీతో వృథాగా పారుతున్న నీరు

## బైకుపై వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి

తాడూరు, మార్చి 1: తన మోటారు సైకిల్‌పై ఇంటికి వెళ్తూ ప్రమా దవశాత్తు వ్యక్తి కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలో ఇంద్రకల్ సమీపంలో శనివారం సాయంత్రంచోటు చేసుకుంది. వివరాలిలా.. గ్రామానికి చెందిన మల్లేశ్ (38) నాగర్‌కర్నూల్ నుంచి ఇంద్రకల్‌కు బైక్‌పై వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బైకుపై నుంచి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గమనించిన గ్రామ స్తులు మల్లేశ్‌ను గుర్తించి దవాఖానకు తరలించే లోపే మృతి చెందిన ట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

### గోరిటలో పాముకాటుతో..

తిమ్మాజిపేట, మార్చి 1: మండలంలోని గొరిటలో వ్యక్తి పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఏఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బర్ల శాంతయ్య (54) గ్రామంలో ఒక వ్యక్తి వద్ద వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం పొలం పనిచేస్తుండగా గడ్డిలో ఉన్న పాముకాటు వేసినట్లు తెలిపారు. వెంటనే ఆయనను జడ్చర్ల ప్రభుత దవాఖానకు తరలించగా రాత్రి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

### ఇరు వర్గాలపై కేసునమోదు

పెద్దకొత్తపల్లి, మార్చి 1: గురువారం రాత్రి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు గుజ్జుల పరమేశ్ నాయుడుపై కాంగ్రెస్ నాయకులు విచక్షణహితంగా దాడి చేసిన ఘటనలో శనివారం పదిమందిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ సతీశ్ కుమార్ తెలిపారు. అయితే దాడికి పాల్పడి మళ్లీ కాంగ్రెస్ నాయకులే ఊల్టా బీఆర్‌ఎస్ నాయకులపై ఇచ్చిన ఫిర్యాదుతో 15మంది బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసునమోదు చేశారు.

### అందుబాటులో యూరియా

బిజినేపల్లి, మార్చి 1: మండలంలోని ఆయా దుకాణాలు, వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందించేందుకు యూరియా సరిపడా ఉందని ఏవో నీతి ఒక ప్రకటనలో తెలిపారు. 204మెట్రిట్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా మరో రెండు రోజుల్లో 162 మెట్రిట్ టన్నుల యూరియా మండలానికి అందనున్నట్లు తెలిపారు. యూరియాకోసం రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, డీలర్లతో ప్రాథమిక సహకార సంఘం కేంద్రాల్లో తీసుకెళ్లాలన్నారు.

### స్పెల్ బీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



సాయి శ్రీనిజ

కల్వకుర్తి, మార్చి 1: పట్టణంలోని మిలినీయం పాఠశాలకు చెందిన తొమ్మిదోతరగతి విద్యార్థిని సాయి శ్రీనిజ స్పెల్ బీ (ఇంగ్లిష్ వ్యాసకరణం) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. నేషనల్ స్పెల్‌బీ అకాడమిక్ ఆధ్వర్యంలో నిర్వహంచే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్ రేణుధర్, కరస్పాండెంట్ కరుణాకర్, ఉపాధ్యాయులు సునిల్, అనూష అభినందించారు.

### మున్సిపల్ ఆఫీస్‌లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

అచ్చంపేట, మార్చి 1: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేసినట్లు మున్సిపల్ కమిషనర్ యాదయ్య ప్రకటనలో తెలిపారు. అనాథరైజ్డ్ లేఅవుట్లలో ప్లాట్లు క్రమబద్ధికరించడం జరుగుతుందని తెలిపారు. 2020లో స్వీకరించిన దరఖాస్తులను ఈ నెల 31లోగా క్రమబద్ధికరించి ఫీజు చెల్లించిన వారికి 25శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. రాయితీకోసం ప్రభుత్వం జీవో 28 జారీ చేసిందని, ఎల్ఎస్ఆర్ కోసం హె ల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి సందేహాలు తీర్చడం జరుగుతుందన్నారు. వివరాలకు 800866 41 94 సంప్రదించాలని కోరారు.

### మినీ ట్యాంక్‌బండ్‌పై లైట్లు వేయాలి



మినీట్యాంక్ బండ్‌ను సందర్శించిన నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 1: జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్‌పై లైట్లను వేయాలని ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ అన్నారు. శనివా రం మినీట్యాంక్ బండ్‌ను ఎఐటీయూ సీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై రాత్రి సమయంలో లైట్లు వెలగడం లేదని, దీంతో ప్రయాణికులు ఇబ్బ ందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా మైసమ్మ ఆలయం ఎండబెట్ల అలుగు వరకు సీసీరోడ్డు వే యాలని కోరారు. శ్రీనివాసులు, బాలపీరు, శేఖర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

నవాబ్‌పేట, మార్చి 1 : మండలంలోని కారూర్ గ్రామానికి చెందిన బండారి శేఖర్ అదృశ్యమైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు బండారి శేఖర్ భార్య చంద్రకళ ఇటీవల ఇంట్లో గొడవపడి తన తల్లిగారి ఊరికి వెళ్లింది. భార్యను తీసుకువస్తానని ఫి బ్రవరి 24వ తేదీన ఇంటి నుంచి బయలుదే రి వెళ్లిన శేఖర్ తిరిగి కారూర్‌కు రాలేదు. కు టుంబ సభ్యులు వారి బంధువుల ఇండ్ల వద్ద వెతికినా అతడి ఆచూకీ లభించలేదన్నారు. త ల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

# స్త్రీనిధి రుణాలు సకాలంలో చెల్లించాలి



బ్యాంక్ మేనేజర్‌కు డాక్యుమెంట్లు అందజేస్తున్న దృశ్యం

అమ్రాబాద్, మార్చి 1: స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లించాలని స్థానిక ఏపీఎం నిరంజన్ అన్నారు. శనివారం మండలంలోని ఎస్బీఐ బ్యాంక్‌లో స్వయం సహాయక సంఘాలకు రూ. 40లక్షల చొప్పున డాక్యుమెంట్లను అందించినట్లు తెలిపారు. బ్యాంక్ లింకేజీ 512 స్వయం సహాయక సంఘాలకు రూ.19కోట్ల 84లక్షల రూపాయాలు టార్గెట్ ఇవ్వడం జరిగిందని, ఇప్పటికి సంఘాలకు రూ.16కోట్ల 56లక్షల రుణాలు స్త్రీనిధి ద్వారా అందించినట్లు చెప్పారు. ఈ నెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 62గ్రూపులు రూ.4కోట్ల 77లక్షల రూపాయాలను ఎంసీబీలు తయారు చేయడం జరిగిందని తీసుకున్న రుణాలు మహిళలు సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, బ్యాంక్ అధికారులు ఫీల్డ్ ఆఫీసర్ మహేశ్, సీసీలు వెంకట్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమర వీరులకు ఘననివాళి



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



తిమ్మాజిపేటలో..

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 1: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరుల సంస్మరణ దినాన్ని ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ హాజరై మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని పాలక వర్గాల నిర్లక్ష్యంతో మాదిగ జాతి బిడ్డలు తమ విలువైన ప్రాణాలను కోల్పోయారని వారి త్యాగాలతోనే నేటి ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని గుర్తుచేశారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవరపాగ ప్రభాకర్, కాళ్ల ప్రసాద్, ఎల్లపోగు లక్ష్మయ్య, ఆది సురేందర్, లక్ష్మయ్య, బాలస్వామి, కుర్మయ్య, నాగభూషణం, భగవంతు, వెంకటేశ్, రామకృష్ణ, బాలస్వామి, పాండు, వెంకటయ్య, శ్రీను, పరుశరాం, శంకర్, మనోజ్ పాల్గొన్నారు.

***కోడేరు మండలంలో..***

కోడేరు, మార్చి 1: ఎస్సీ వర్గీకరణ సాధన పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటాలకు నివాళులర్పించారు. మిద్దె కృష్ణయ్యతో పాటు నాయకులు ఆది సోమనాథ్, బొట్టు వెంకటస్వామి, నాగశేషయ్య, కురుమయ్య, రామకృష్ణ, యాపచెట్టులాలు, దానయ్యపాల్గొన్నారు.

***వంగూరు మండలంలో..***

వంగూరు, మార్చి 1: మండలంలో ఎమ్మార్పీస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అంకూరి శ్రీశైలం, నాయకులు బాలస్వామి, కోటయ్య, దేవేందర్, కృష్ణ, శివకుమార్, సైదులు, బాలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

***తిమ్మాజిపేట మండలంలో..***

తిమ్మాజిపేట, మార్చి 1: ఎస్సీ వర్గీకరణ కోసం గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన ఉద్యమంలో అమరులైన మాదిగ వీరులకు శనివారం మండలంలో నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సంస్మరణ సభను నిర్వహించారు. దానం జగన్‌రాజ్, జోగు ప్రదీప్, దేవస్వామి, స్వామి, సురేందర్, బాల్‌రాజ్, కాళ్ల రాజు, శేఖర్, బెక్కరి శివ, కండయ్య పాల్గొన్నారు.

***అచ్చంపేట మండలంలో***

అచ్చంపేట, మార్చి 1: కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సాంబశివరావు అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళులర్పించి మాట్లాడారు.. ఎస్సీలో 58శాతం కులాలకు సమాన న్యాయంగా వర్గీకరణ చేయాలన్నారు. సౌటకాశీం, సూర్య పల్లిమస్తాన్, తిరుపతయ్య, రాంచంద్రయ్య, వెంకటయ్య, విక్రమ్, బాలరాజు, భాస్కర్, రాము, సురేశ్, రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలి



పల్కపల్లిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

అచ్చంపేటరూరల్, మార్చి1: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగినప్పుడే విద్యబుద్దులు వినగలుగుతారని ఎంఈవో జీవన్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పల్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్స వానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. విద్యార్థులపై తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకుంటా రని వారి ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదవాలన్నారు. కాంప్లెక్స్ జీహెచ్ఎం గోపాల్, హెచ్ఎం ప్రమీల, ఉపా ధ్యాయులు తిరుపతయ్యగౌడ్, శేఖర్, కల్పన, జగన్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం



చంద్రబండతండాలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



తాడూరులో విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

కల్వకుర్తి రూరల్: మార్చి1: పట్టణంలోని వీబీస్ పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవానిన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, కరస్పాండెంట్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

***తాడూరు మండలంలో..***

తాడూరు, మార్చి 1: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘన ంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నీరజ, ప్రవీణ్, శ్రీలత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

***పెద్దకొత్తపల్లి మండలంలో..***

పెద్దకొత్తపల్లి, మార్చి 01: మండల పరిధిలోని చంద్రబండతండాలో ప్రభుత్వ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని అంబేద్కర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో స్వ యంపాలన దినోత్సవం నిర్వహించారు.

***మైలారం పాఠశాలలో***

బల్మూరు, మార్చి1: మండలంలోని మైలారంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వానికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రా జేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

***ఉప్పునుంతలలో..***

ఉప్పునుంతల,మార్చి1: మండలంలోని బాలుర ప్రాథమిక పాఠశాల లో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



అచ్చంపేట మండలం మైలారం పాఠశాలలో

కార్యక్ర మంలో హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేశ్, చందన పాల్గొన్నారు.

***వెల్దండ మండలంలో..***

వెల్దండ, మార్చి1: మండలంలోని లింగారెడ్డిపల్లి ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో చంద్రుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో హెచ్ఎంలు హరిప్రసాద్ గౌడ్, స్వామి, సీఆర్పీ ఆంజనేయులు, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్ రూరల్, మార్చి 1: మండలంలోని సోమశిల గ్రామానికి చెందిన బుక్కా గోవింద్‌రెడ్డి భార్య బుక్కా వనజ రెడ్డి శనివారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సోమశిలకు వెళ్లి వనజారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధితకుటుంబానికి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కట్ట శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి, సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## లో వో ల్టేజీ సమస్య తీర్చాలని వినతి



వినతి ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, మార్చి 1: మండలంలోని లట్టుపల్లిలో విద్యుత్ లోఓల్టేజీతో సరఫరా అవుతుందని, లోఓల్టేజీ సమస్యను తీర్చాలని విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్ శ్రీకాంత్‌కు బీఆర్ఎస్ నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఓల్టేజీలో పంతో మోటర్లు నడవడం లేదన్నారు. స్టార్టర్లు, మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన పంటలు కోతకువచ్చే దశలో ఉన్నాయని, విద్యుత్ అధికారులు స్పందిం చి లోఓల్టేజీ సమస్యను తీర్చాలని కోరారు. శ్రీనివాసులు, రాజేందర్‌గౌడ్, నాగేందర్, మల్లేశ్ ఉన్నారు.

## జిల్లాకు కొత్త విద్యుత్ ఉపకేంద్రం మంజూరు

నాగర్‌కర్నూల్, రూరల్, మార్చి 1: మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామ ప్రజలు కొన్ని సంవత్సరాల నుంచి విద్యుత్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి అక్కడ విద్యుత్ ఉప కేంద్రం ప్రాముఖ్యతను క్షేత్రస్థాయిలో వెళ్లి తెలుసుకున్నారు. కొత్త ఉపకేంద్రానికి సంబంధించి రూ. 2కోట్ల 66లక్షలతో 33/11కేవీ కొత్త సబ్ స్టేషన్‌ను మంజూరు చేస్తూ దానికి సంబంధించిన జీవోను విడుదల చేశారని చెప్పారు.

## సీసీరోడ్డు పనులు ప్రారంభం

తాడూరు, మార్చి 1: మండలంలోని పాపగల్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన పదిలక్షల నిధులతో ఎస్సీ కాలనీలోని శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారం భించినట్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. నూతన సీసీ రోడ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, లింగం, తహర్, శ్రీను పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

పెంట్లవెల్లి, మార్చి01: మం డలంలోని పెంట్లవెల్లి, జటప్రోల్ గ్రామాలతో పాటు, కొం డూరు, శింగవరం గ్రామాల సమీపంలోని వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ విజయసింహా హె చ్చరించారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కొండూరు సమీపంలోని వాగునుంచి కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న విషయం తెలియడంతో రెవెన్యూ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకోవడంతో అక్కడి నుంచి ఇసుక మాఫియా దళారులు పరారయ్యారని, అట్టివారిపై చర్యలు తప్పవన్నారు.

## పల్లె దవాఖానలో నాణ్యతా ప్రమాణాల పరిశీలన

తిమ్మాజిపేట, మార్చి 1: మండలం కోడుపర్తి పల్లె దవాఖానా కాయకల్ప పథకం (ఎన్‌క్యూఏఎస్) కింద ఎంపిక కానుంది. ఇందులో భాగంగా పల్లె దవాఖానాలో శనివారం డిస్ట్రిక్ క్వాలిటీ కన్సల్టెంట్ సంతోశ్ దావాఖానాలో వివిధ సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో ఢిల్లీలోని అధికారులకు దవాఖానాలో అందుతున్న సేవలను వివరించారు. సాధారణ పరీక్షలు, గర్భిణులకు అందిస్తున్న చికిత్సలు, ఇమ్యునైజేషన్, బీపీ, షుగర్ ఇతర చికిత్సలు గురించి వివరించారు. వీటన్నింటిని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు తెలియజేశారు. మండల వైద్యాధికారిణి డా స్వప్న, ఫార్మసిస్ట్ బాలరాజు, సూపర్‌వైజర్ మణికుమారి, ఏంఎల్‌హెచ్‌పీ రవి, సిబ్బంది రాజగోపాల్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.